*Pls use news Item*

*Gas dealers to support Harithaharam*

( ప్రెసిడెంట్ ఎం. వెంకటేశ్వర రావు సెక్రటేరియట్ మీడియా పాయింట్ లో మాట్లాడారు, బైట్ ఉంది.)

*హరితహారంలో వినూత్న ప్రయత్నం, ఇంటింటికి గ్యాస్ సిలెండర్ తో పాటు, మూడు మొక్కలు*

*రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ డీలర్ల గోడౌన్ల వద్ద పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం*

*హరితహారంలో భాగస్వామ్యం అయ్యేందుకు ఎల్పీజీ డీలర్ల సంఘం సుముఖత*

తెలంగాణకు హరితహారంలో మేముసైతం అంటున్నారు ఎల్పీజీ డీలర్ల అసోసియేషన్. ఇంటింటికి సిలెండర్ తో పాటు మూడు మొక్కలను అందించేందుకు సంఘం సుముఖత వ్యక్తం చేసింది. తెలంగాణ ఎల్పీడీ డీలర్ల అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర రావు సచివాలయంలో ముఖ్యమంత్రి ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ తో సమావేశమయ్యారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ, అన్ని సంఘాలు హరితహారంలో భాగం కావాలన్న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు ఆకాంక్షను ప్రియాంక వర్గీస్ గ్యాస్ డీలర్ల సంఘానికి తెలిపారు. రాష్ట్రంలో సుమారు ఏడు వందల మంది ఎల్పీజీ డీలర్లు, అంతే సంఖ్యలో గోడౌన్లు, పదిహేను వేల మంది దాకా డెలివరీ బాయ్స్ రోజు సగటున లక్షా యాభై వేల ఇళ్లకు సిలెండర్లు అందిస్తున్నటు తమ దృష్టికి వచ్చిందని ప్రియాంక వర్గీస్ తెలిపారు. ప్రతీ గోడౌన్ లోనూ విరివిగా

మొక్కలు నాటాలని సూచించారు.  ముఖ్యమంత్రి కార్యాలయం సూచనల మేరకు గ్యాస్ సిలెండర్ తో ప్రతీ ఇంటికీ మూడు మొక్కలను అందిస్తామని, గృహ అవసరాలకు ఉపయోగించే తులసి, కరివేపాకుతో పాటు ఇతర పూలు, పండ్ల మొక్కలను అందించేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ ఎల్పీజీ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర రావు ప్రకటించారు. తమ సంఘ సభ్యులతో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. పర్యావరణం కోసం, మెరుగైన జీవన విధానం కోసం ముఖ్యమంత్రి ఇచ్చిన హరితహారం పిలుపులో తాము భాగస్వామ్యం అవుతామని తెలిపారు.